విశాలాంధ్ర కృష్ణా జిల్లా

రీసోర్స్ పర్సన్స్‌కు శిక్షణ

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్టేట్ లర్నింగ్ అచీవ్మెంట్ సర్వే 2024 (ఎస్ ఎల్ ఏ ఎస్) రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 16వ తేదీన ఎంపిక చేసిన పాఠశాలల్లోనే నాలగవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష నిర్వహిస్తారని జిల్లా విద్యాశాఖ అధికారిని తాహెరా సుల్తానా వెల్లడించారు. సోమవారం స్థానిక కార్యాలయంలో రిసోర్స్ పర్సన్‌లు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృష్ణా జిల్లాకు సంబంధించి 142 వివిధ యాజమాన్యాలలోని పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. కృష్ణా జిల్లాలో 3 వేల 229 మంది నాలుగో తరగతి విద్యార్థిని, విద్యార్థులకు నేడు వారి పాఠశాలలోనే తెలుగు ఆంగ్లము గణితంలో ఏదైనా రెండు అంశాలలో ఒక్కొక్క సబ్జెక్టుకు సంబంధించి 90 నిమిషాలపాటు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ పరీక్ష ద్వారా విద్యార్థుల అభ్యసనా నైపుణ్యాలు, వెనుకబడిన అంశాలు, తద్వారా రాబోయే సంవత్సరములో అవలంభించాల్సిన విధానపరమైన మార్పులు, ఇదే కాకుండా లింగ ప్రాంత యాజమాన్య మాధ్యమ భేదాలను కూడా పరిగణలలోనికి తీసుకొని విశ్లేషించడానికి దోహదపడే ప్రక్రియ ఇందుకు సంబంధించి కృష్ణాజిల్లాలో 142 మంది ఫీల్డ్ ఇన్విజిలేటర్లకు, ఎంఈఓలకు మచిలీపట్నంలోని కృష్ణవేణి ఐటీఐ కాలేజ్ నందు సంసిద్ధత కార్యక్రమము, నిర్వహణ ప్రక్రియ పట్ల అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిసీఈబీ సెక్రటరీ షేక్ జాన్ సాహెబ్ రిసోర్స్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

విధులపై అప్రమత్తం

విశాలాంధ్ర-పెడన: ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏ చిన్న తప్పు జరిగినా పి ఓ లు, ఏపీఓలా దృష్టికి తీసుకువెళ్లాలని పెడన నియోజకవర్గ ఎన్నికల అధికారి పి.వెంకటరమణ సూచించారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆధార్ పోలింగ్ ఆఫీసర్లతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఎదురయ్యేందుకు అవకాశం ఉంది వాటిని అప్పటికప్పుడు ఎలా అధిగమించాలనే దానిపై వెంకటరమణ ఏపిఓలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఆర్ ఓ పెడన తహసిల్దార్ కె.రాంబాబు, కల్పన డి. టీ. కాగిత పూర్ణచంద్రావు, ఓపిఓలు పాల్గొన్నారు

రేపు కూటమి మహాసభ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ఈనెల 17న టిడిపి జనసేన బిజెపి కూటమి మహాసభ కోనేరు సెంటర్లో చంద్రబాబు పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో, బిజెపి నాయకుల ఆధ్వర్యంలో, నిర్వహించడం జరుగుతుందని ఈ సభను జయప్రదం చేయాలని, కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ తన అనుచరులతో కలిసి, గ్రామ గ్రామాన కరపత్రాలు పంచి పెట్టడం జరిగింది. బుధవారం మచిలీపట్నం కోనేరు సెంటర్ లో సాయంత్రం 5 గంటలకు జరగబోయే భారీ బహిరంగ సభకు పెదపట్నం, కానూరు, తాళ్లపాలెం, గోకవరం, సిరివేళ్ల పాలెం మంగినపూడి తవిసిపూడి గ్రామస్తులకు ఆహ్వాన పత్రాలను ఇంటింటికి పంపిణీ చేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ లంకే శేషగిరిరావు, జనసేన క్లస్టర్ ఇంచార్జ్ జొన్నల జై సూర్య , దివి మహేష్, బొమ్మిడి ఏడుకొండలు , పీతా. రాము , మీనవల్లి నాగేశ్వరరావు , కొనకళ్ళ. నాగరాజు , బోట్ల నాగబాబు గుండు బోయిన సుబ్బారెడ్డి సత్యవతి సిరివేళ్ల సాంబయ్య మెండు భానుమూర్తి, తోట రాము , శ్రీపతి నాంచారయ్య తెలుగుదేశం పార్టీ , జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికలో విద్యార్థులకు ఉద్యోగాలు

విశాలాంధ్ర-మచిలీపట్నంటౌన్ : ప్రాంగణ ఎంపికల్లో కృష్ణా విశ్వవిద్యాలయం రికార్డు సృష్టిస్తుంది. గడచిన రెండు వారాల్లో నాలుగు ప్రతిష్ఠాత్మక సంస్థలు విశ్వవిద్యాలయంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించి సుమారు రెండు వందల మంది కి పైగా విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించడం గమనార్హం. ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి ప్రత్యేక చొరవతో ప్రాంగణ ఎంపికలు పరంపర కొనసాగుతోంది. అంజనాస్ ఫౌండేషన్ సహకారంతో ఈ ప్రాంగణ ఎంపికలు నిర్వహించడం జరిగింది. అశోక్ లేలాండ్ హెచ్ ఆర్ విభాగం డిప్యూటీ మేనేజర్ ఎస్ శంకర్, హెచ్ ఆర్ ట్రైనీ ఎస్ సుస్మిత లు, టాటా విస్ట్రన్ ప్రతినిధులు బి నవీన్, జి భవాని లు ప్రాంగణ ఎంపికలు ప్రక్రియ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య సుందర కృష్ణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాంబాబు, ట్రెనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగం సమన్వయకర్త డా కిషోర్, ఇంజినీరింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ అలీమీర్జా తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలతో జీవిద్దాం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : అసమానతలనే రుగ్మతలపై జీవితకాలం పోరాటం జరిపి సమసమాజ స్థాపన కోసం పాటుపడుతూ అణగారిన వర్గాలని అణగదొక్కబడిన వారి జీవితాలలో వెలుగును నింపి ధైర్యంతో ముందుకు నడిచేట్లు చేసిన బిఆర్ అంబేద్కర్ ఎటువంటి ఆశయంతో జీవించాడో ఆ ఆశయాన్ని ఆదర్శంగా చేసుకుని జీవిద్దామని సంస్థ అధ్యక్షులు ఎం వెంకటపతి, కోశాధికారి బివి వీరభద్రరావు, కార్యదర్శి జోషి, సంయుక్త కార్యదర్శి డేవిడ్ రాజు తదితరులు పిలుపునిస్తూ ప్రసంగించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంస్కృతిక సామాజిక సేవా సంఘం ఆధ్వర్యంలో కౌతాపూర్ణానందం సత్రం సమీపంలో జరిగిన అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పిస్తూ అంజలి ఘటించారు.

చంద్రబాబు పవన్ బహిరంగ సభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెడన : పెడన పట్టణంలోని ఈనెల 17న జరగనున్న చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్ బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని ఆహ్వానిస్తూ పట్టణంలోని అన్ని వార్డులలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటా వెళ్లి ప్రజలను ఆహ్వానిస్తున్నారు చంద్రబాబు పవన్ కళ్యాణ్ బహిరంగసభకు పెద్దసంఖ్యలో జనం హాజరయ్యేల ా తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రయత్నాలు చేస్తూ విశేషంగా కృషి చేస్తూ ఇప్పటికే పలు చర్యలు తీసుకున్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలి

సివిల్ సప్లై డీఎంను కలిసిన నేతల బృందం

విశాలాంధ్ర-చల్లపల్లి : ఆర్‌బికేల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నేతల బృందం మచిలీపట్నంలోని సివిల్ సప్లై డిఎం సతీష్ ను కలసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ మాట్లాడుతూ ఏప్రిల్ 1వ తేదీ నుండి ఆర్బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిలుపుదల చేశారని, అనేకమంది రైతులు మాసులు చేసి ధాన్యం కల్లాల్లో ఉందని డిఎం దృష్టికి తీసుకువెళ్లారు. మిల్లర్లకు అమ్ముతుంటే తక్కువ ధరకు కొంటున్నారని దాంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని విన్నవించారు. ప్రభుత్వం ఆర్బికెల ద్వారా ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో అనేకమంది రైతులు ఈ సమస్య ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఒక చల్లపల్లి మండలంలోని మూడు వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కల్లాల్లో ఉందని వివరించారు. రైతు నాయకుల విన్నపాన్ని సానుకూలంగా స్పందించిన సివిల్ సప్లై డి ఎం మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, సిపిఐ రాష్ట్ర నాయకులు నార్ల వెంకటేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్ బాబులు ఉన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణకు విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-కూచిపూడి : అగ్ని ప్రమాద వారోత్సవాలలో భాగంగా రెండవ రోజైన సోమవారం మొవ్వ అగ్నిమాపక కేంద్రం సిబ్బంది మొవ్వ బస్టాండులో ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగాప్రయాణీకులకు అగ్రి ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు అలాగే మొవ్వలోనిగిరిజన కాలనీలో కూడాకరపత్రాలు పంపిణీ చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపైసిబ్బందిప్రచారం చేశారు. వేసవికాలం అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. వడగాలులు, వేడిగాలులుఉధృతంగా ఉంటున్న ఈ తరుణంలో నిప్పుతో చెలగాటాలు ఆడరాదని హెచ్చరించారు. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు వెంటనే 101కుకాని,08671-252422 కు కానీ వెంటనే ఫోన్ చేసి స్పష్టమైన సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్. ఎఫ్. ఎం.యోగానంద్,ఎఫ్.ఎం.ఎల్ వెంగళరావు, ఏవి పూర్ణచంద్రరావు, డి.ఓపి. డి. రాంబాబు, హెచ్.జి. డి ఎస్ ఆర్ కే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బస్సులలో ప్రయాణికులకు సైతం కరపత్రాలు అందజేశారు.

వేసవి దృష్ట్యా చెరువులు నింపాలి

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : జిల్లాలో వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడకుండా తాగునీటి పథకాల చెరువులన్నీ నూరు శాతం నింపాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ అధికారులతో సోమవారం కలెక్టరేట్లో సమావేశం నిర్వహించి ప్రకాశం బ్యారేజీ నుండి కాలువల ద్వారా నీటిని వదులుతున్న నేపథ్యంలో ఇప్పటివరకు ఎన్ని చెరువులు నిండాయి, ఇంకా ఎన్ని నింపాలి వంటి అంశాలపై సమీక్షించారు. ఈనెల 6వ తేదీ నుండి కాలువలకు నీటి విడుదల చేయడం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 150 చెరువుల వరకు 70 -80 శాతం వరకు నింపినట్లు అధికారులు నివేదించారు. మరో నాలుగు రోజులు కాలువల ద్వారా నీటి సరఫరా ఉంటుందని ఇరిగేషన్ అధికారులు నివేదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి పథకాల చెరువులు అన్ని పూర్తిస్థాయిలో నింపాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పుడు చెరువులన్నీ నింపడం ద్వారా రాబోయే రెండు మాసాల వరకు తాగునీటి సమస్య ఉండదని, అయితే జూన్ లో వర్షాలు కొంత ఆలస్యం అయినప్పటికీ సమస్య రాకుండా తాగునీటి చెరువులన్నీ కచ్చితంగా నూరు శాతం నింపాలని ఆదేశించారు. ముఖ్యంగా తాగునీటి సమస్య ఎక్కువగా ఉన్న గ్రామాలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ ఇ టి జే హెచ్ ప్రసాద్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శివప్రసాద్, డిపిఓ నాగేశ్వర నాయక్, ఇరిగేషన్ డి ఈ మురళి, డి ఎల్ పి ఓ లు పాల్గొన్నారు.

5,200 మందికి ఉపాధి పనులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో సోమవారం ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. పనుల ద్వారా 5,200 మంది ఉపాధి పొందినట్లు ఏ.పీ.వో .కే. లక్ష్మిరెడ్డితెలిపారు. మండలంలోని21 గ్రామాలలో 142 పనుల్లో పాల్గొన్న ఉపాధి హామీ కూలీలకు ఓ .ఆర్ .ఎస్. ప్యాకెట్లు ఆయా గ్రామాల ఆశా వర్కర్స్ పంపిణీ చేశారని, అలాగే టెంట్లు వేసి నీడ కల్పించామని వెల్లడించారు.

అసభ్యకర పోస్టులు పెడితే చర్యలు

విశాలాంధ్రబ్యూరో, మచిలీపట్నం : ఎన్నికలకు సంబంధించి మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ అనుమతులు లేకుండా అసభ్యకర పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. సోమవారం ఎన్నికలకు సంబంధించి మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) జరిగిన సమావేశంలో, ఎన్నికలకు సంబంధించి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ఇప్పటివరకు గుర్తించిన ఆయా పార్టీల ప్రచార ప్రకటనలు, పెయిడ్ న్యూస్ నివేదికపై సమీక్షించి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు వారి ప్రచార ప్రకటనలకు ఎంసీఎంసీ అనుమతులు జారీ గురించి అధికారులకు పలుసూచనలు చేశారు. ముఖ్యంగా సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లో అంటే యూట్యూబ్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్ లలో వచ్చే అభ్యంతరకర అసభ్యకరమైన పోస్టులను గుర్తించి వాటిని సంబంధిత రిటర్నింగ్ అధికారులతో పాటు సైబర్ క్రైమ్ టీం కు పంపి స్టేషన్ హౌస్ అధికారులు అవసరమైన చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. సోషల్ మీడియాలో, సినిమా హాళ్లు, బల్క్ ఎస్ఎంఎస్ లు, వాయిస్ మెసేజ్ లు, టీవీ ఛానల్స్ , కేబుల్ ఛానల్స్ తదితర ఎలక్ట్రానిక్ మీడియాలో ఆయా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు వారి ప్రచార ప్రకటనలకు ఎంసీఎంసీ ద్వారా తప్పనిసరిగా ముందస్తు అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎం సి ఎం సి అనుమతి లేకుండా సోషల్ మీడియాలో పెట్టే పోస్టులను వెంటనే తొలగించేలా సైబర్ క్రైమ్ సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, మీడియా నోడల్ అధికారి, డిఐపిఆర్ఓ ఎం వెంకటేశ్వర్ ప్రసాద్, ఎం సి ఎం సి కమిటీ సభ్యులు నవీన్ కుమార్,రమేష్ చంద్ర, సునీల్, బీసీ సంక్షేమ అధికారి రమేష్, సైబర్ క్రైమ్ విభాగం సోషల్ మీడియా విభాగం సీఐ ఎల్. రమేష్, ఎస్సై పూర్ణ మాధురి, తదితరులు పాల్గొన్నారు.

నవ సమాజ నిర్మాత అంబేద్కర్ : డీఆర్‌ఎం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అట్టడుగు వర్గాల వారికి ఆశా జ్యోతి,నవ సమాజం స్థాపన కోసం అనుక్షణం కృషి చేశారని డిఆర్ఎం నరేంద్ర ఎ.పాటిల్ కొనియాడారు. రైల్వే డివిజన్ పర్సనల్ విభాగం ఆధ్వర్యంలో రైల్వే ఆడిటోరియంలో డాక్టర్ బి.ఆర్ 133వ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు.ముందుగా బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి డీఆర్ఎం, ఏడీఆర్ఎం, ఇతర ఉన్నతాధికారులు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం డిఆర్ఎం మాట్లాడుతూ బాబా సాహేబ్ అంబేద్కర్ మూడు పదాల అయిన చదువు, పోరాటం, సమీకరించు అనే వాటిపై ఎక్కువ మక్కువ చూపించేవారని అన్నారు. ఆయన ఉన్నత చదువులు చదవడం వలనే ప్రత్యేక గుర్తింపు లభించదని తెలిపారు. నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలను అనుభవించి చివరకు ప్రపంచంలోనే అత్యున్నతమైన భారత రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు.గొప్ప సంఘ సంస్కర్తగా పేరుప్రఖ్యాతలు పొందారన్నారు. ప్రపంచంలో కనివిని ఎరగని రాజ్యాంగ వేత్తగా గుర్తింపు పొందారన్నారు. దేశంలో అత్యధిక ఉద్యోగులు ఉన్న విభాగం రైల్వే అని అందులో విధులను నిర్వహించే ఉద్యోగులు కుల, మతాలకు అతీతంగా పని చేయడం సంతోషకరమని తెలిపారు. ఆయన వ్యక్తిత్వం ఎంతో మందికి ఆదర్శప్రాయం అన్నారు. అటువంటి వ్యక్తిని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.జీవితంలో విద్య ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. ఏడిఆర్ఎం (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) ఇ.ఈ.ఎడ్విన్ మాట్లాడుతూ బి.ఆర్. అంబేద్కర్ ఒక సంఘ సంస్కర్త, న్యాయవాది బహుజనుల దేవుడు అన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలోను దళితులు,అణగారిన వర్గాల హక్కుల కోసం చేసిన కృషికి ప్రతి ఒక్కరి మనస్సులో నిలిచే ఉంటారన్నారు.మరో ఏడిఆర్ఎ శ్రీనివాసరావు కొండా (ఆపరేషన్స్) మాట్లాడుతూ దేశ పౌరులుగా మనం డాక్టర్ బాబాసాహెబ్ సిద్ధాంతాలను పాటిస్తే అదే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. రోజువారీ పనిలో బాబాసాహెబ్ సూత్రాలను పాటించి చిత్తశుద్ధితో ముందుకు సాగాలని బ్రాంచ్ అధికారులు,సిబ్బందికి సూచించారు.అనంతరం భారత్ స్కౌట్స్ & గైడ్స్ డా.బి.ఆర్ జీవిత కథపై బాబా సాహెబ్ అనే థియేట్రికల్ నాటకాన్ని ప్రదర్శించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా డివిజన్ వ్యాప్తంగా నిర్వహించిన వ్యాసరచన,కవితలు,చిత్రలేఖనం,వక్తృత్వం వంటి పోటీలల్లో విజేతలకు డిఆర్ఎం బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎమ్.సారిబాల,సీనియర్ డిపిఓ కట్టా ఆనంద్,ఇతర బ్రాంచి అధికారులు పాల్గొన్నారు.

రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేయటమే లక్ష్యం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : బలహీన వర్గాలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వానికి సమాజ్ వాదీ పార్టీ మాత్రమే న్యాయం చేస్తుందని రాష్ట్రంలో పోటీ చేస్తున్నామని అందులో భాగంగా తమ మేనిఫెస్టోను విడుదల చేస్తున్నామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పాశం వెంకటేశ్వర్లు తెలిపారు.సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో పార్టీ మేనిఫెస్టోను నాయకులతో కలసి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వానికి నోచుకోకుండా భాదలు పడుతున్న రాష్ట్రంలో 85 శాతం ప్రజలలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం ప్రజల ఆందోళన, ఆక్రందనలకు, ఆకాంక్షలకు ప్రతిబింబం, ప్రతిస్పందన మా మేనిఫేస్టోలో ప్రయత్నామ్యం రూఒందించామన్నారు. అనంతరం 38 మంది సభ్యులతో కూడిన అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. తొలి జాబితాలో ఎస్సి-15, బీసీ - 11, ఓసీ - 11, ఎస్టీ - 1 కేటాయించినట్లు తెలిపారు. పార్టీ జాతీయ కార్యదర్శి జగదీష్ యాదవ్ మాట్లాడుతూ దేశంలోనే ఏకైక సోషలిస్ట్ పార్టీ సమాజ్ వాదీ పార్టీ అన్నారు. ఈ రాష్ట్రంలో డబ్బున్న వారికే సీట్లు కేటాయిస్తున్నారని, వందల కోట్లకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. కానీ మా పార్టీ సామాన్య వ్యక్తులకు కేటాయించినట్లు తెలిపారు.దేశంలో మోడీ అరాచకాలను, బడుగు బలహీన వర్గాల పై జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు ఆయా వర్గాల ప్రజలకు రాజ్యాధికారంలో బాగస్వామ్యమే పరిష్కారమన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ పంపు గుర్తుపై ఓటు వేసి తమ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో శిక్షణ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : మానవ సేవా సంస్థ అధ్యర్యంలో నిరుద్యోగ యువతకు ఉచితంగా సాఫ్ట్‌వేర్ సాఫ్ట్‌వేర్ (ఎస్ఎపి ఎస్డి) కోర్సులో శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు వంగర సురేష్ కుమార్ తెలిపారు. సోమవారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 22 సం.లుగా నిస్వార్ధ ప్రజాసేవలో మానవ సేవా సంస్థ రెండు తెలుగు రాష్ట్రాలలో ఇప్పటి వరకు సుమారు 14 లక్షల మందికి ఉచితముగా వైద్య సేవలు, 900 పైగా ఉచిత వైద్య శిబిరాలు,4500 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు,6000 మందికి ఉచితంగా కళ్ళ అద్దాలు, 5000 మందికి ఉచితంగా విద్య వంటి అనేక సేవా కార్యక్రమాలు చేసినట్లు వివరించారు.అదే స్ఫూర్తితో ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా విద్యార్థినీ విద్యార్థులకు నా వంతుగా విద్యారంగంలో సేవ చేయాలనే దృక్పథంతో ఉచితంగా సాఫ్ట్‌వేర్ సాఫ్ట్వేర్ (ఎస్ఎపి ఎస్డి)లో డిగ్రీ చదివిన నిరుద్యోగులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.గుంటూరు జిల్లా, బాపట్ల, ప్రకాశం, కృష్ణ జిల్లా, ఎన్టీఆర్ జిల్లా, పశ్చిమగోదావరి జిల్లాలలోని డిగ్రీ చదివిన విద్యార్థినీ విద్యార్థులకు విజయవాడలోని సంస్థ కార్యాలయంలో ఈ నెల 27వ తేదీ నుంచి శిక్షణా తరగతులు ప్రారంభిస్తున్నామన్నారు. 14 వారాల కాలపరిమితి గల శిక్షణలో శని, ఆదివారాల్లో 3గం.ల పాటు తరగతులు జరుగుతాయన్నారు.మెరుగైన టెక్నాలజీలో ఉచితంగా శిక్షణ ఇచ్చి,ఉత్తమ శిఖరాలకు చేరుకునే విధంగా శిక్షణ ఇచ్చి తగు సూచనలు ఇవ్వటం జరుగుతుందన్నారు.ఆసక్తి కలిగిన యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇతర వివరాలకు 7093529750లో సంప్రదించాలని కోరారు.

సిద్ధం సభకు భారీగా తరలిన జనం

విశాలాంధ్ర-పెదపారుపూడి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్రలో భాగంగా గుడివాడ నాగ వరప్పాడు ప్రాంతంలో సిద్ధం సభకు మండలం నుంచి 22 బస్సులు, 40 కార్లు, 100 ఆటోలు, 100కు పైబడి ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీతో సభకు తరలి వెళ్ళినట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సేవా విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గొళ్ల సోమేశ్వరరావు, పామర్రు మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్, వైసీపీ సీనియర్ నాయకుడు చీకుర్తి వరప్రసాద్, ఎంపీపీ గోగం సురేష్, యలమర్రు పిఏసిఎస్ సొసైటీ అధ్యక్షుడు మూల్పూరి నరేంద్ర, పెదపారుపూడి పిఏసిఎస్ సొసైటీ అధ్యక్షుడు నల్లపురెడ్డి వేణుగోపాల్ రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ జాజుల చిన్నారి, వైసీపీ సీనియర్ నాయకులు ఆల రమేష్, మూల్పూరి చంద్రశేఖర్, నామా వెంకటేశ్వరరావు బయలుదేరి వెళ్లిన వారిలో ఉన్నారు.

పామర్రు నియోజకవర్గం నుంచి

విశాలాంథ-కూచిపూడి : గుడివాడలో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొనే కార్యక్రమానికి పామర్రు నియోజకవర్గం లోని మొవ్వ మండలం నుంచి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. మండలంలోని 21 గ్రామాల నుంచి బస్సులలో ఎండ వేడిమిని సైతం లెక్కచేయకుండా తరలివెళ్లారు. "మేమంతా సిద్ధం" కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం గుడివాడలో నిర్వహించిన "జైత్రయాత్ర" సభాస్థలికి ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ సూచనలతో జడ్పిటిసి రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, మండల పార్టీ అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, కృష్ణాజిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు గోగినేని పెరుమాళ్ళు, కాజ గ్రామ ఉపసర్పంచ్ మంద శ్రీనివాసరెడ్డి, కూచిపూడి గ్రామ సర్పంచ్ భర్త కొండవీటి అమరబాలేశ్వరరావు, మంత్రి పాలెం సర్పంచ్ పంది కృష్ణ, మొవ్వ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, ఇలా ప్రతి ఒక్కరి నాయకత్వంలో ఆయా గ్రామాల నుంచి బయలుదేరిన బస్సులన్నీగుడివాడ దారి పట్టాయి.

సీఈసీలో జిల్లాలో ప్రథమ స్థానం

విశాలాంధ్ర-అవనిగడ్డ : సీఈసీ గ్రూప్‌లో కృష్ణాజిల్లాలో జడ్.పి. హెచ్.ఎస్ ప్లస్ అవనిగడ్డ విద్యార్థులు సీఈసీ గ్రూప్‌లో జిల్లాలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి 2024 మార్చిలో జరిగిన ఇంటర్ మిడీయట్ పరీక్షలలో మొత్తం విద్యార్థులు 5 హాజరు కాగా 4 ఉత్తీర్ణత సాధించి 80 శాతం మంది ఉత్తీర్ణులు అయ్యారన్నారు. మద్దాల శ్వేత 368 ప్రథమ స్థానం మైలా దాక్షాయిణి 261 ద్వితీయ స్థానం, కూతాడ జ్యోతి 291 తృతీయ స్థానం, కొనతం నాగలక్ష్మి 280 మార్కులు సాధించినట్లు చెప్పారు. సబ్జెక్టుల వారిగా తెలుగులో 95, సివిక్స్‌లో 83, ఇంగ్లీషు 58, ఎకనామిక్స్ 91, కామర్స్ 70 సాధించారని చెప్పారు. ఈ సందర్భంగా సోమవారం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను హైస్కూల్ ప్లస్ అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందిచారు.

హుండీ ఆదాయం రూ.3.13 లక్షలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : లంకమ్మ అమ్మవారి హుండీ ఆదాయం రూ. 3,13,000. దివిసీమకు కొంగ బంగారమై కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా వీరాజిల్లుతున్న గ్రామ దేవత లంకమ్మ అమ్మవారి హుండీ ఆదాయం 3,13,182 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు చెప్పారు. సోమవారం ఆలయ ఆవరణలో గల హుండీలను మచిలీపట్నం దేవాలయాల తనిఖీ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుండీలను తెరిచి లెక్కించగా 75 రోజులకు గానూ 3,13,182 రూపాయలు వచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆసాదులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

సుబ్బరాజు ఉద్యమ జీవితం ఆదర్శం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): చివరి వరకు ప్రజలు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసిన నిబద్ధత కలిగిన ప్రజానాయకుడు అమరజీవి కె.సుబ్బరాజు అని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ కొనియాడారు. సీపీఐ నగర మాజీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.సుబ్బరాజు 3వ వర్ధంతి సభను సోమవారం వన్‌టౌన్ లెనిన్ భవన్‌లో నిర్వహించారు. సుబ్బరాజు చిత్రపటానికి రవీంద్రనాథ్, సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎమ్మెల్యే స్థాయికి ఎదిగిన సుబ్బరాజు ఉద్యమ జీవితం అందరికీ ఆదర్శమని చెప్పారు. ఆయన కేవలం విజయవాడ ప్రజలు, కార్మికుల సమస్యల పరిష్కారానికి పరిమితం కాలేదని, శాసనసభ పక్ష ఉప నేతగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు, ప్రజల సమస్యలపై అసెంబ్లీలో గళం వినిపించారని గుర్తుచేశారు. సుబ్బరాజు కన్నా ముందు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి శాసనసభ్యులుగా ఎన్నికైన తమ్మిన పోతరాజు, ఉప్పలపాటి రామచంద్రరాజు, ఆ తర్వాత ఎమ్మెల్యేగా గెలిచిన నాసర్‌వలి వంటి నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నేతల స్ఫూర్తితో మళ్లీ ఇక్కడ ప్రస్తుత ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావును గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాధనాన్ని లూటీ చేసినవారిని, తమ స్వార్థం కోసం పార్టీలు మారేవారిని ఓడిరచాలని ప్రజలను కోరారు. జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ అమరజీవి సుబ్బరాజు విద్యార్థి ఉద్యమ నేతగా, సీపీఐ నగర కార్యదర్శిగా, కార్పొరేటర్‌గా, డెప్యూటీ మేయర్‌గా, ఎమ్మెల్యేగా విజయవాడ నగర అభివృద్ధికి తనవంతు కృషి చేశారని కొనియాడారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన సుబ్బరాజు లేకపోవడం తీరనిలోటని పేర్కొన్నారు. సుబ్బరాజు అందించిన సేవలను నేటికీ ప్రజలు గుర్తుచేసుకుంటున్నారని తెలిపారు. సుబ్బరాజు స్ఫూర్తితో పశ్చిమ నియోజకవర్గంలో విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడయ్య, మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, కొట్టు రమణారావు, ఏఐవైఎఫ్ నాయకులు శివం రవి, మోహన్, క్రాంతి, అయ్యప్ప, మహిళా సమాఖ్యా నాయకులు డీ.రమణమ్మ, బంక ఝాన్సీ, కొట్టు విజయ లక్ష్మి, ఆర్.అనసూయ, స్థానిక నాయకులు మూలి శివ, ఎస్.శ్రీనివాసరెడ్డి, సిహెచ్.మారుతి, నుకా చిన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ యుద్ధాలను నివారించాలి

విశాలాంధ్ర-విజయవాడ: పలస్తీనా దేశంపై ఆరు నెలలుగా ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణ కాండను నివారించాలని శాంతిని నెలకొల్పాలని పలువురు వక్తలు సూచించారు. శాంతి ఉద్యమ నాయకులు మాజీ ఎమ్మెల్యే అమరజీవి కాకర్లపూడి సుబ్బరాజు 3వ వర్ధంతి సభ, అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం, (అయిప్సో), భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కఫ్) ఆధ్వర్యంలో స్థానిక స్థానిక స్వాతంత్ర్య సమర యోధుల సంఘం భవనంలో సోమవారం జరిగింది. భారత జాతీయ మహిళా సమాఖ్య(ఎన్ఎఫ్‌డబ్ల్యు) ఉపాధ్యక్షులు పెన్మెత్స దుర్గాభవాని మాట్లాడుతూ సుబ్బరాజు విజయవాడ నగరపాలకసంస్థలో కార్పొరేటర్‌గా స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా, డిప్యూటీ మేయర్‌గా పశ్చిమ నియోజక వర్గ శాసనసభ సభ్యులుగా అనేక బాధ్యతలు నిర్వహించి ప్రజలకు సేవలు చేశారని తెలిపారు. సీపీఐ నగర కార్యదర్శిగా రాష్ట్ర నాయకునిగా పార్టీ ప్రతిష్టను నిలబెట్టారని, అన్ని వర్గాల ప్రజల హృదయాలలో చిరస్థాయిగా ఉంటారని గుర్తు చేశారు. శాంతి ఉద్యమ నాయకులు మోతుకూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఏదైనా రెండు దేశాల మధ్య యుద్ధం జరుగుతుంటే దాన్ని నివారించ వలసింది పోయి అమెరికా మరింత ఆజ్యం పోస్తూ ఉందని దానికి ఉదాహరణ రెండేళ్లుగా సాగుతున్న రష్యా, ఉక్రెయిన్ మధ్య, ఇజ్రాయిల్, పాలస్తీనా దేశాల మధ్య ఆరు నెలలుగా యుద్ధం జరుగుతూ ఉందని, మహిళలు చిన్నారులే లక్ష్యంగా గాజాలో దాడులు చేస్తున్నారని చెప్పారు. చిన్నదేశాల మీద పెత్తనం, ఆయిల్ నిక్షేపాలు, ఆయుధ పోటీ కోసం లక్షలాది మంది ప్రజల ఆస్తుల నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా సుబ్బరాజు శాంతి స్నేహ సంఘాలకు నాయకత్వం వహించి స్ఫూర్తిగా నిలిచారని గుర్తుచేశారు. ఇస్కఫ్ జాతీయ కమిటీ సభ్యులు బుద్ధవరపు వెంకట్రావు అధ్యక్షత వహించగా ఇస్కఫ్ జిల్లా అధ్యక్షులు పరుచూరి అజయ్ కుమార్ కార్యదర్శి మోతుకూరి అరుణ కుమార్ శాంతి సంఘం నాయకులు మహబూబ్ ఆజం, నగర ప్రముఖులు గోళ్ళ నారాయణ రావు, చైల్డ్ లైన్ సమన్వయ కర్త అరవ రమేష్, ఎం.సుబ్బారాయుడు తదితరులు సుబ్బరాజు సేవలను కొనియాడారు. నగరంలో అయన సేవలకు గుర్తుగా సుబ్బరాజు విగ్రహం ప్రతిష్ట జరగాలని ఆకాంక్షించారు.

526 సీ విజిల్ ఫిర్యాదులు పరిష్కారం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 526 సీ విజిల్ ఫిర్యాదులు పరిష్కరించినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఈనెల 18న నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వాహణపై సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ హెల్ప్‌లైన్, నేషనల్ గ్రీవెన్స్, సర్వీసెస్ పోర్టల్ తదితర మార్గాల ద్వారా మొత్తం 1,331 ఫిర్యాదులు రాగా వాటిలో 1,303 ఫిర్యాదులు పరిష్కారం పూర్తి అయిందని, మిగిలినవి పురోగతిలో ఉన్నాయన్నారు. 63 ప్రతికూల వార్తలకు 57 అంశాలు పరిష్కరించామని, ప్రతి ఫిర్యాదుపైనా ప్రత్యేకంగా దృష్టిసారించి నాణ్యతతో పరిష్కరించిట్లు తెలిపారు. నామినేషన్ నిర్వాహణకు చేయాల్సిన ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు సరళి, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూం కార్యకలాపాలు, ఫిర్యాదుల పరిష్కారం, ఎన్నికల పరిశీలకులకు చేయాల్సిన ఏర్పాట్లు, ఎన్నికల సీజర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ అమలు, ఎన్నికల సిబ్బంది శిక్షణ కార్యక్రమాలు చర్చించారు. ఈ సమావేశంలో డీఆర్వో శ్రీనివాసరావు, కలెక్టర్ ఏవో నాగలక్ష్మి, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

జిల్లాలో రూ.7.06 కోట్లు విలువైన మద్యం, ఇతర వస్తువులు సీజ్

జిల్లాలో ఎన్నికల నియమావళి సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని, దీనిలో భాగంగా ఇప్పటి వరకు జిల్లాలో రూ.7.06 కోట్లు విలువైన మద్యం, ఇతర వస్తువు సీజ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సీజ్ చేసినవాటిలో రూ.3.16 కోట్లు నగదు, రూ.94.16 లక్షల విలువైన మద్యం, రూ.12.20 లక్షల విలువైన మత్తు పదార్థాలు, రూ.2.32 కోట్లు విలువైన లోహాలు, రూ.6.43లక్షల విలువైన ఉచితాలు సీజ్ చేసినట్లు తెలిపారు. జగ్గయ్యపేట నియోజక వర్గంలో రూ.1.16 కోట్లు, మైలవరం నియోజక వర్గంలో రూ.48.59లక్షలు, నందిగామలో రూ.20.23 లక్షలు, తిరువూరులో రూ.85.84లక్షలు, విజయవాడ సెంట్రల్‌లో రూ.2.75కోట్లు, విజయవాడ తూర్పులో రూ.64.26లక్షలు, విజయవాడ పశ్చిమ నియోజక వర్గంలో రూ.94.81లక్షలు సీజ్ చేసినట్లు వివరించారు.

బాల్య వివాహాల నియంత్రణకు చర్యలు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో బాల్య వివాహాలు నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ డా.పీ.సంపత్ కుమార్ తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్లు, మహిళాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ అధికారులతో సోమవారం నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ సంస్థ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా బాల్య వివాహాలు నియంత్రణపై సమీక్షించారు. స్థానిక జేసీ క్యాంప్ కార్యాలయం నుండి నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జేసీ మాట్లాడుతూ బాల్యవివాహాలు నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత 3 నెలల్లో 25 బాల్య వివాహాలు జరగకుండా అడ్డుకోవటంతో పాటు మరో రెండు బాల్యవివాహాలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. బాల్య వివాహ నిషేధ చట్టంపై అన్ని శాఖల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. పాఠశాల విద్యార్థులు డ్రాపవుట్ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, గుర్తించిన డ్రాప్ అవుట్ విద్యార్థులను తిరిగి స్కూల్‌లో తిరిగి చేర్పించటం జరిగిందని వివరించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమాదేవి, లైన్ డిపార్ట్మెంట్ జిల్లా అధికారులు, డీసీ పీఓ రాజేశ్వరరావు, జాన్సన్ పాల్గొన్నారు.

ప్రత్యేక బృందాలు క్రియాశీలంగా పనిచేయాలి

ఈ నెల 18న నోటిఫికేషన్ విడుదలతో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్, వీడియో సర్వైలెన్స్ టీమ్‌లు మరింత క్రియాశీలంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని మైలవరం ఆర్వో, జేసీ డా.సంపత్‌కుమార్ సూచించారు. ఆయన సోమవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశం అనంతరం డా.లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎఫ్‌ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ, వీవీటీ, ఏఈవో, సెక్టార్ ఆఫీసర్స్, పోలీస్ సెక్టార్ ఆఫీసర్స్‌తో ఆయా బృందాల పనితీరును సమీక్షించారు. ఈ నెల 18 నుంచి 25 వరకు జరిగే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏసీపీ రమేష్, ఏఆర్వోలు, ఎంపీడీవోలు, ఎంసీసీ బృందాలు, సెక్టార్ల ఆఫీసర్లు పాల్గొన్నారు.

పౌర గ్రంథాలయాల అభివృద్ధి ప్రణాళిక కమిటీ సభ్యురాలిగా రావి శారద

విశాలాంధ్ర-విజయవాడ: కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ మంత్రి నేతృత్వంలో ఇటీవల ఏర్పాటు చేసిన భారతదేశ పౌర గ్రంథాలయాల అభివృద్ధి ప్రణాళిక-2047 కమిటీ సభ్యురాలుగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావి శారదను కేంద్ర ప్రభుత్వం నామినేట్ చేసినట్లు కమిటీ డైరెక్టర్ జనరల్ ఆచార్య బీవీ శర్మ నుంచి తమకు లేఖ తెలియజేశారని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ ఉపాధ్యక్షులు వేములపల్లి కేశవరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రావి శారద గత నాలుగు దశాబ్దాలుగా రాష్ట్ర గ్రంథాలయ సంఘ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ, సంఘం పక్షాన వెలువడుతున్న గ్రంథాలయ సర్వస్వం మాసపత్రికకు సంపాదకులుగా, పాతూరి నాగభూషణం గ్రంథాలయ శిక్షణాలయం ప్రిన్సిపాల్ గా, సర్వోత్తమ గ్రంథాలయ సంఘ కార్యదర్శిగా రాష్ట్రంలో పౌర గ్రంథాలయ రంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అనేక జాతీయ, రాష్ట్ర గ్రంథాలయ మహా సభలను నిర్వహించడంతో పాటు పౌర గ్రంథాలయ రంగంలో విశేష ప్రతిభతో జాతీయ స్థాయిలో తనకంటూ ఒక గుర్తింపు సాధించారని చెప్పారు. ఇది తెలుగువారికి గర్వకారణమని, అనుభవజ్ఞులైన వారి సూచనలు, సలహాలు జాతీయ స్థాయిలో పౌర గ్రంథాలయ రంగ ప్రతిష్టతకు దోహదపడగలదని ఆశిస్తూ, ఆమెకు అభినందనలు తెలిపారు.

గంగవరం పోర్టును ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : తెలుగు జాతికి గర్వకారణమైన గంగవరం పోర్టును అదాని సంస్థకు కట్టబెట్టారని అది నిబంధనలను ఉల్లంగిస్తుందని తక్షణం పోర్ట్‌ను తక్షణం ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి అని ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ ఫోరమ్ అధ్యక్షులు నేతి మహేశ్వరరావు డిమాండ్ చేశారు.సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వమించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంగవరం పోర్టు కోసం భూమిని ఇచ్చి ఉపాధి కోల్పోయిన గంగపుత్రుల న్యాయ బద్ధమైన కోర్కెలను ప్రభుత్వం తీర్చాలన్నారు.2002 నుంచి గంగపుత్రులు పోరాడుతున్నా పరిష్కారం చూపగల రాజకీయ వ్యవస్థ లేకపోవడం దురదృష్టం అన్నారు.పోర్టు నిర్మాణం సమయంలో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం పోర్టు కొన్ని సంవత్సరాల తరువాత పోర్టు తెలుగు జాతి సంపద కావాల్సి ఉంది,అలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం వాటాను కూడ అదానీకి కట్టబెట్టడంతో వారి సమస్య జటిలమైంది అన్నారు.జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత తన తాత జాగిరిల ఇష్టం వచ్చినట్టు రాష్ట్రంలోని ఆస్తులను మొత్తం అమ్ముకుంటున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. ఆదానికి-జగన్మోహన్ రెడ్డికి ఉన్న వ్యాపారలావాదేవీలతో ఉన్న బంధం కోసం ప్రజల్ని తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారు.అదానీ రాష్ట్ర ప్రభుత్వాన్ని రింగ్ మాస్టర్ మాదిరి ఆడిస్తూ తన ప్రైవేట్ సైన్యంతో అలాగే రాష్ట్ర పోలీసుల్ని అక్కడ నిలబెట్టి ప్రజలను బెదిరిస్తున్నారన్నారు.ఏలవివక్ష వ్యతిరేక పోరాట నాయకులూ మాల్యాద్రి మాట్లాడుతూ అదానీ ఆస్థి రోజు రోజుకి పెరగడానికి కారణం కార్మికుల పొట్టగొట్టి పోగేయటం ద్వారానే అన్నారు.గంగవరం పోర్ట్ ఉద్యోగుల న్యాయబద్ధమైన కోర్కెలు తీర్చకపోతే అన్ని కార్మిక సంఘాలతో కలసి వారికి అండగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఫోరమ్ నాయకులు బొప్పన రాజశేఖర్‌రావు మాట్లాడుతూ అగ్రిమెంట్ లో పొందబరచిన నిబంధనలను ఉల్లంగిస్తున్నందుకు గంగవరం పోర్టుని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎమ్. ఎస్. బేగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎమ్.ఎస్.బేగ్ నియమించినట్లు సోమవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ లో కార్యనిర్వాహక కార్యదర్శి గా నిమించినందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చనాయుడుకి, జాతీయ కార్యదర్శి నారా లోకేష్, జిల్లా అధ్యక్షులు నెట్టం రఘురామ్, విజయవాడ పార్లమెంట్. అభ్యర్థి కేశినేని శివానాద్ (చిన్ని)కి హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేసారు. పార్టీ తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీ అధికారంలోకి రావడానికీ కూటమి అభ్యర్థిలను గెలిపించడానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులకు సత్కారం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తెలుగు కళావాహిని, జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి సహకారంతో సోమవారం సాయంత్రం కౌతా పూర్ణానందం కళావేదికపై బెజవాడ బార్ అసోసియేషన్ 2024-2025 నూతన కమిటీ సభ్యులకు అభినందన పూర్వక సత్కారం అక్కినేని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది చీదెళ్ళ నాగేశ్వరరావు ఘనంగా సత్కరించారు. బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొత్త చంద్రమౌళి, కార్యదర్శిగా అరిగల శివరామప్రసాద్(రాజా), ఉపాధ్యక్షులుగా గండూరి వెంకట రామశర్మ, సంయుక్త కార్యదర్శిగా కలతోటి క్రాంతికుమార్, గ్రంథాలయ కార్యదర్శిగా చావల రవికుమార్, కోశాధికారిగా నిడుమోలు వివి సుబ్రహ్మణ్యం, క్రీడల కార్యదర్శిగా షేక్ అఫ్జర్, మహిళా కార్యదర్శిగా ఎస్ రాజ్యలక్ష్మిలను అభినందిస్తూ గౌరవపూర్వక సత్కారం చేశారు. నగర ప్రముఖులు, విద్యావంతులు, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పలు కళా సంస్థల ప్రతినిధులు అతిధులుగా విచ్చేసి సత్కార గ్రహీతలను అభినందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు ఇటువంటి సత్కారాలు సోపానాలవ్వాలని, దేశం గర్వించదగిన మరిన్ని కీర్తి ప్రతిష్టలు ఆర్జించాలంటూ ప్రసంగించారు.

పోలీస్ స్టేషన్ ఎదుటే గోల్డ్ షాప్‌లో చోరీ

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల పట్టణం లో రూరల్ పోలీస్ స్టేషన్ కార్యాలయం సమీపంలో వాసవి జ్యువెలరీ షాపులో సోమవారం తెల్లవారుజామున దొంగలు బీభత్సం సృష్టించారు. షట్టర్ తాళాలు పగలకొట్టి వెండి, బంగారం చోరీ ఘటనా స్థలం వద్దకు చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసే విచారణ చేపట్టారు. సీసీ ఫుటేజ్ ని పరిశీలిస్తున్న పోలీసులు సుమారు 2కేజీ కేజీల వెండి, 1/2 కేజీ బంగారం, కొంత నగదు చోరీకి గురైనట్లుగా సమాచారం. కంచికచర్ల హాలో ప్రధాన రహదారి పక్కన, పోలీస్ స్టేషన్ ఎదురుగా దొంగలు చోరీ చేయడంతో పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కమాండ్ కంట్రోల్ రూమ్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో వేసవి త్రాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు డ్రాట్ సెల్ (కమాండ్ కంట్రోల్ రూమ్)ను ఏర్పాటు చేసినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ డీ.వెంకటరమణ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలో త్రాగు నీటి సమస్యలపై ప్రజలు ఈ కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేసిన వెంటనే తగిన చర్యలు తీసుకుని త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతీ రోజూ ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకూ ఈ కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని తెలిపారు. పర్యవేక్షక ఇంజినీర్, సిబ్బంది అందుబాటులో ఉంటారని, త్రాగునీటి సమస్యలపై ప్రజలు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకూ నేరుగానే టెలిఫోన్ ద్వారా తమ ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. ఎలాంటి త్రాగునీటి సమస్యలున్నా ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ వెంకట రమణ - 9100121300, సిబ్బంది జి.పద్మజ - 9100121306, ఎల్‌పీఎస్ ఆర్.కృష్ణ-6304990363, ఎం.బాలచంద్ర-9989206318 నెంబర్లకు ఫిర్యాదులు చేయవచ్చని, వీటితో పాటు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు 63049 90363, మధ్యాహ్నం 2గంటల నుండి రాత్రి 8 గంటల వరకు 99892 06318 ఫోన్ ద్వారా తెలపాలని చెప్పారు.

రాత్రి వేళల్లో పోలీసు గస్తీలు ముమ్మరం



విశాలాంధ్ర-నందిగామ: వేసవి కాలంలో వేళల్లో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలో భాగంగా పోలీసు సిబ్బంది నైట్ గస్తీలు పకడ్బందీగా నిర్వహించాలని నందిగామ సిఐ జే ఆర్ కే హనీష్ సూచించారు. ఈ సందర్భంగా సోమవారం పోలీస్ సిబ్బందికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేయడంతో పాటు మోటారు బైకులకు అమర్చే సైరన్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పండు ద్వారా సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ ఇళ్ల వద్దనే జరగాలి: సీఎఫ్‌డీ

విశాలాంధ్ర-విజయవాడ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మే నెల 1, 2 తేదీలలోపే పెన్షనర్లకు సామాజిక పింఛన్లను వారి ఇళ్ల వద్దనే పంపిణీ చేయాలనీ సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ (సీఎఫ్‌డీ) విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం విజయవాడలోని సిద్ధార్థ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో విశ్రాంత ప్రిన్సిపల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పీవీ రమేష్, సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డితో పాటు యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రాజనీతి శాస్త్ర పూర్వ ఆచార్యులు కొండవీటి చిన్నయ్య సూరి, డాక్టర్ జంధ్యాల శంకర్ మాట్లాడారు. ఏప్రిల్ నెలలో పింఛన్ల పంపిణీలో అనేక లోపాలు జరిగాయని మే నెలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ఖచ్చితమైన ప్రణాళికను రూపొందించుకొని గ్రామ వార్డు సచివాలయ సిబ్బందిని, పంచాయతీ సిబ్బందిని ఇతర ప్రభుత్వ ఉద్యోగులను ఉపయోగించుకుని 66 లక్షల మంది పెన్షనర్లకు వారి వారి ఇళ్ల వద్దనే పింఛన్లు ఇవ్వాలని కోరారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఆఖరి నిమిషంలో రాజీనామాలు చేసి అధికార పార్టీ తరఫున పోలింగ్ ఏజెంట్లుగా కూర్చోవడానికి కొందరు వాలంటీర్లు సిద్ధమవుతున్నారని, అధికార పార్టీ నేతలు వారిని ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. వాలంటీర్లు పోలింగ్ ఏజెంట్లుగా పోలింగ్ బూతులలో కూర్చొని ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు. రాజీనామా చేసిన వాలంటీర్లను ఎట్టి పరిస్థితులలోనూ పోలింగ్ ఏజెంట్లుగా అనుమతించరాదని ఎన్నికల కమిషనర్‌కు సీఎఫ్‌డీ విజ్ఞప్తి చేసిందని వివరించారు. రాజకీయ కార్యకలాపాలలో పాల్గొంటున్న ప్రభుత్వ సలహాదారుల వ్యవహారంపై కూడా తక్షణ చర్యలు చేపట్టాలని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ తరుపున కోరారు. సలహాదారులు పబ్లిక్ సర్వెంట్స్‌గా ఉంటూ, ప్రభుత్వం నుండి వేతనాలు పొందుతూ రాజకీయ కార్యకలాపాలలో అధికార పార్టీ తరఫున రాజకీయ ప్రచారం చేయటం వంటివి ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధమని వివరించారు.

ప్రజాసమస్యలపై పోరాడిన నేత సుబ్బరాజు

విశాలాంధ్ర-విజయవాడ: ప్రజలెదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడిన ప్రజానాయకుడు కార్పొరేటర్ సుబ్బరాజు అని మాజీ కార్పొరేటర్ బుట్టి రాయప్ప నివాళులర్పించారు. మాజీ శాసన సభ్యులు సీపీఐ నాయకులు కె. సుబ్బరాజు మూడవ వర్ధంతి సందర్భంగా స్థానిక 34వ డివిజన్ కేదారేశ్వరపేటలో నివాళి కార్యక్రమం జరిగింది. ముందుగా సుబ్బరాజు చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రాయప్ప మాట్లాడుతూ ముత్యాలంపాడు, అయోధ్య నగర్, న్యూ అయోధ్య నగర్, శాంతినగర్, కేదారేశ్వరపేట, పాత రాజరాజేశ్వరిపేట, కంసాలి పేట ప్రాంతాలను కార్పోరేటర్‌గా శాసన సభ్యులు ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు. సింగ్‌నగర్, ఫ్లైఓవర్ నిర్మాణంతో సింగ్‌నగర్, పాయకాపురం రూపురేఖలు మార్చిన కృషీవలుడు సుబ్బరాజని కొనియాడారు. క్రమశిక్షణ, నిజాయితీకి మారుపేరుగా కార్యకర్తలకు ఆదర్శంగా నిలిచారని జోహార్లర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ 34వ డివిజన్ కార్యదర్శి కాళ్ళ చిన్నప్ప, సహాయ కార్యదర్శులు దొడ్డా కుమార్, కాళ్ళ విజయ్, సీహెచ్.మారయ్య, కోమల్, థామస్, జి.ప్రసాద్ పాల్గొన్నారు.

శ్రీకృష్ణుని గుడి ప్రతిష్టలో సర్నాల

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : మండలంలోని కుదప గ్రామంలో రామలవారిగుడి, శ్రీకృష్ణుని గుడిప్రతిష్ట మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. మైలవరం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సర్నాల తిరుపతిరావు హాజరై పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు అప్పిడి కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Mopidevi Kezi Rani (Old Name), D/o. Late Mopidevi Venkatewsara Rao, R/O- 44-1-16C5/3, Padavala Revu, Gundala, Vijayawada (Urban), Krsihna District. I Changed my name to Mopidevi Lekhya Sri (New Name) Hence forth I will be known as **MOPIDEVI LEKHYA SRI**

IN THE COURT OF THE HON'BLE II ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
I.P.NO.39/2023

Between :
Shaik Azas - Petitioner
And
Bonda Narayana Rao - Respondent No.2

పై నెంబరు ఐ.పి.పిటీషన్ కేసులో రెస్పాండెంట్ నెం.2 అయిన మీకు కోర్టు నుండి అనేకసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుట వలన శ్రీ కోర్టువారు ఈ వార్తాపత్రిక ద్వారా తెలియజేయమని ది. 01-05-2024వ తేదీనకు వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం 10.30 గం.లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. అట్లు కానియెడల కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(By order of the Hon'ble Court)

GOPE SRIKANTH
ADVOCATE, VIJAYAWADA
Counsel for Petitioner.
cell : 9866727749

మహారాజశ్రీ విజయవాడ III అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P NO:147/2022 IN O.S NO:242/2021

Between:
Chagarlamudi Anuradha - DHR
AND
To
Yarlagadda Naveen Kumar,
S/o Venkateswara Rao, R/o Flat No:FF3, Sri Sai Ganesh Towers, Behind SRR College, Machavaram, Vijayawada, Krishna District. **- JDR**

పై నెంబర్ E.P.లో మీ హాజరు నిమిత్తం ది.01-05-2024వ తేదీనకు వాయిదా అయివున్నది. కనుక పై నంబర్‌లో JDR అయిన మీరు పై తేదీన పై కోర్ట్ ఎదుట స్వయంగా గానీ లేదా అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలసినదనీ, లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని యిందు మూలముగా తెలియజేయటమైనది.
(By order of the Honourable Court)
వాయిదా తేదీ: 01-05-2024.

Smt. K.Sarala Benarjee
Advocate for DHR
Machavaram Down, Vijayawada.

IN COURT OF PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION), VIJAYAWADA.
EP NO.245/2022
(In)
ACP NO.52/2019

Between:
Margadarsi Chit Fund Pvt.Ltd., Rep by its Manager, Governorpet Vijayawada. - DHR
AND
P.SURESH & others - JDR'S
JDR.NO.05: ARADHYULA RAMA, W/O BASAVA PUNNAIAH, D.NO: 31-23-34, VENKATARAMANA NIVAS, MACHAVARAM DOWN, ELURU ROAD, VIJAYAWADA-4.

Please take notice that the Rule 43 EP filed by the DHR for Recovery of **Rs.5,29,014/-** with subsequent interest, costs etc., posted to **26-04-2024** for your appearance. Publishing in Visalandhra Daily Telugu daily news paper.

SUNKARA RAJENDRA PRASAD
ADVOCATE, VIJAYAWADA.
Vijayawada, Dt.10/4/2024.

In The Court of The M.A.C.T. Cum XII Addl District and Sessions Judge at Vijayawada
M.V.O.P. No : 107/2023

Between :
Kurapati Suresh ... Petitioner
And
B.Nagi Reddy and 2 Others ... Respondants

Respondant No-1
Bonam Nagi Reddy, S/o Siva Reddy, Hindu, aged about 36 Years, R/o Near Alivelamma Temple, Chandarlapadu Village & Mandal. Driver of Bus No. **AP 16 TX 8644**
Respondant No-2
Kanakadurga Vijaya Gujavarthi, W/o G.Venkata Reddy, D.No. 31-12-12, D.B.Krishnaiah Street, Machavaram, Vijayawada-4, Owner of Bus No. **AP 16 TX 8644**

పై నెంబరు MVOP లో ఒకటి మరియు రెండవ రెస్పాండెంట్స్ అయిన మీకు MVOP సమన్లు పంపగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా సదరు MVOP సంగతులు తెలియచేయవలసినదిగా పై కోర్టు వారు ఆదేశించియున్నారు. కావున ది. 29-04-2024వ తేదీన ఉదయం గం. 10.30 ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని లేదా మీ న్యాయవాది ద్వారా గాని హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరని ఇందు మూలముగా తెలియచేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : 29-04-2024

V.RAYAPPA, B.A., B.L., Advocate,
RCM Church Road, Mogalrajpuram
Vijayawada- 520 010.
Vijayawada
Dt : 10-04-2024

ఒలింపియాడ్ విజయ ప్రభంజనం

విశాలాంధ్ర-కంచికచర్ల: భారత దేశ ప్రఖ్యాతి గా%శీ%చిన ఒలింపియాడ్ ఫలితాలలో శ్రీ చైతన్య కంచికచర్ల విద్యార్థు లు తమ ప్రతిభను చూపారు.మొత్తం 200 మంది విద్యార్థులు ఐ ఎస్ టి ఎస్ ఓ రెండోవ స్థాయి పరీక్ష రాయగా303 బహుమతులతో తమ అసాధారణ ప్రతిభను కనబరిచారు. దీనిలో భాగంగా మొదటి బహుమతికిగాను టాబ్ 2,3 స్థానాలకు స్మార్ట్ వాచ్ లు,2 మనీ గార్జెట్స్,స్కూల్ బ్యాగ్లతో పాటు,90 బంగారు పతకాలు,164 మెరిట్ సర్టిఫికెట్స్, 41 కన్సోలేషన్, మరియు 4 స్పెషల్ బహుమతు లు వంటి విలువైన బహుమతులు గెలుచు కోవడం గర్వకారణం అని , ప్రధానో పాధ్యాయులు సుధాకర్ తెలియజేశారు. దేశవ్యాప్తంగా మొదటి స్థానం సాధించిన గుత్తా తనుశ్రీ ఐ ఎస్ టి ఎస్ ఓ రెండవ లెవల్ అవార్డు ప్రధానోత్సవ సభ విజయ వాడ నందు ముఖ్య అతిథి ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా డీఈవో సుబ్బారావు చేతులమీదుగా బహుమతి ప్రధానోత్సవం జరిగింది.ఈ సందర్భంగా విజేతను ఆల్ ఇండియా కో ఆర్డినేటర్ సతీష్, ఏ జి ఎం మురళీ కృష్ణ అభినందించారు.మరియు రెండు, మూడు, నాలుగు, ఐదు స్థానాలు గెలిచిన విద్యార్థు లను ఆర్ ఐ వినోద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కోర్డినేటర్ సురేష్, ప్రిన్సిపాల్ సుదాకర్,డీన్ జాన్ బాబు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీజేపీ ఉమ్మడి అభ్యర్థులను ఓడించండి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: బిజెపి పొత్తులను తొత్తులుగా చేస్తూ బిజెపి ఉమ్మడి అభ్యర్థులను ఓడించి, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఎన్టీఆర్ జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి డివి కృష్ణ పిలుపునిచ్చారు. పట్టణంలోని డివిఆర్ నగర్ లో సిపిఎం పార్టీ సుందరయ్య భవన్ లో సోమవారం నియోజకవర్గస్థాయి సిపిఎం పార్టీ సభ్యులు మరియు సానుభూతిపరులతో సమావేశం వత్సవాయి మండల సిపిఎం పార్టీ కార్యదర్శి తమ్మినేని రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డివి కృష్ణ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ జనదళ్ అకౌంట్ లో 15 లక్షల రూపాయలు వేస్తానని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని, నిత్యవసర వస్తువుల ధరలు, డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు తగ్గిస్తానని చెప్పి ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. ఇటీవల కాలంలో జరిగినటువంటి పెద్ద స్కాం అయినా ఎలక్ట్రోల్ బాండ్లను తీసుకొని ఏకైక పార్టీ ఒక సిపిఎం పార్టీ మాత్రమే అన్నారు. ఎలక్ట్రోల్ బాండ్లను బయటపెట్టాలని సుప్రీంకోర్టుకు సైతం సిపిఎం పార్టీ వెళ్లిందని అయినప్పటికీ ఎస్బిఐ బ్యాంక్ కొంత సమయాన్ని కావాలని కోరినప్పటికీ మరల సుప్రీంకోర్టు ఆదేశాలతో ఎస్బిఐ బ్యాంక్ ఎలక్ట్రోల్ బాండ్లను బయటపెట్టిందన్నారు. ఇటీవల బీజేపీ విడుదల చేసిన మేనిఫెస్టో అబద్దాల మ్యానిఫెస్టోని తెలిపారు. దేశంలో అత్యంత ప్రమాదకరమైన రాజకీయ విధానాలతో వచ్చిన పార్టీ బిజెపి పార్టీ అన్నారు. మళ్ళీ మోడీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందని, మతోన్మాద, మనువాద సిద్ధాంతాన్ని అమలు చేస్తుందన్నారు. ఎవరికైనా ఇడి నోటీసులు వస్తే బిజెపిలో చేరితే కేసులు ఉండమన్నారు. కొన్ని వందల, వేల కోట్లు తిన్న మోడీలు దేశాన్ని వదిలి విదేశాలకి పారిపోయారని, వారిని తీసుకువచ్చే దమ్ము మోడీకి ఉందా అని చాలెంజ్ విసిరారు. బిజెపి విధానాలను ఖండించేవారు లేరని, మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగించి, అత్యాచారం చేసిన, చంపివేసిన ఒక్కసారి కూడా మోడీ ఖండించలేదన్నారు. మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ మా రాష్ట్రంలో ఇవి సర్వసాధారణమని మాట్లాడటం అత్యంత దారుణం అన్నారు. ఎన్ డి ఏ కూటమి అభ్యర్థులను ఓడించి, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. రాజధానికి 32 వేల ఎకరాలు అవసరం లేదని, రాజధాని నిర్మాణానికి 2,200 ఎకరాలు చాలని ఆనాడే సిపిఎం పార్టీ చెప్పిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, సిపిఎం పార్టీ నాయకులు ధారా నాగేశ్వరరావు, కాకనబోయిన లింగారావు, కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, షేక్ గౌస్ మియా తదితరులు పాల్గొన్నారు.

కూటమిదే విజయం

విశాలాంధ్ర- కంచికచర్ల: ఎన్డీఏ కూటమి బలపరిచిన నందిగామ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని శ్రీమతి తంగిరాల సౌమ్య విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని)విజయాన్ని కాంక్షిస్తూ కంచికచర్ల 7వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అరాచక పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఈ ఐదు సంవత్సరాలుగా నరకం అనుభవిస్తున్నారు, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని తాకాయి , విద్యుత్ చార్జీల మోతతో మధ్యతరగతి కుటుంబాల మీద పెనుభారం మోపింది ఈ ప్రభుత్వం, మద్యపాన నిషేధం చేసి ఓట్లు అడుగు తానన్న జగన్మోహన్ రెడ్డికి నేడు ఓట్లు అడిగే హక్కు లేదు,ఓటమి ఖాయం అని తెలిసిన జగన్మోహన్ రెడ్డి కోడి కత్తి పార్ట్ 2 కి తెర తీశారు ఎన్ని డ్రామాలు వేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అని రాబోయే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిదే విజయం అని గాడి తప్పిన రాష్ట్రాన్ని బాగు చేయాలంటే మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని కూటమి నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అన్నదాత రామకృష్ణ,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమా వెంకట్రావు,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అల్లాడి కోటేశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు తోట ఓంకార్, కంభంపాటి తిరుమల రావు, పుప్పాల వేణు,షేక్ మున్ని, వేమా రామ్ గోపాల్,బర్రె శంకర్రావు,బర్రె వాసు,నంబూరి దుర్గారావు,పఠాన్ బాజీ ఖాన్, పరాల శీను,మాదల దుర్గాప్రసాద్, తదితర తెదేపా జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నా

టీడీపీ నుంచి వైసీపీలోకి కీలక నేతలు

విశాలాంధ్ర-రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండల మాజీ జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయలక్ష్మీ, సురేష్ దంపతులు, తోర్లికొండ వెంకటరమణ(బీసీ నాయకులు) ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సమక్షంలో సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈకార్యక్రమంలో రిజినల్ కో ఆర్డినేటర్ అయోధ్య రామిరెడ్డి, విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్(నాని), మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు, జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న జోలికి వస్తే సహించం

- ప్రజల దీవెనలతో 175 సీట్లలో విజయం సాధిస్తాం
- మళ్లీ జగనన్న సీఎం కావడం తథ్యం
- పొలిటికల్ టూరిస్టులు వస్తుంటారు.. వెళుతుంటారు
- నేను పక్కా లోకల్.. భారీ మెజారిటీతో గెలుస్తా
- పశ్చిమ సీటును సీఎం జగనన్నకు గిఫ్ట్‌గా ఇస్తా
- వైసీపీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి షేక్ ఆసిఫ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి దమ్ముంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం రండి... ఓటమి భయంతో సీఎం జగనన్నపై హత్యాయత్నం చేయడం సిగ్గుచేటు... జగనన్న జోలికి వస్తే సహించబోం' అని వైసీపీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు. ఆయన సోమవారం 50వ డివిజనులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత ఐదేళ్లుగా సీఎం వైఎస్ జగన్ పాలనలో అందిన సంక్షేమ పథకాల లబ్ధి గురించి వివరించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మీడియాతో మాట్లాడుతూ ఓటమి భయంతోనే చంద్రబాబు, లోకేశ్, పవన్ కళ్యాణ్ ఇష్టానుసారంగా మాట్లాడుతూ తమ పార్టీ కార్యకర్తలను రెచ్చగొడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు మచ్చ తెచ్చేలా భౌతికదాడులకు పురిగొల్పుతున్నారని మండిపడ్డారు. 14ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుకు చెప్పుకోవడానికి తాను చేసిన ఒక్క మంచి పని కూడా లేకపోవడంతో ప్రజలను రెచ్చగొట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. అదేవిధంగా లోకేశ్ కూడా రెడ్ బుక్ పేరుతో పిచ్చికూతలు కూస్తూ ఎవరు ఎక్కువ కేసుల్లో ఉంటే వారికి అంతమంచి నామినేటెడ్ పదవులు ఇస్తానని రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మరోవైపు పవన్‌కళ్యాణ్ తన స్థాయిని మరిచి, సీఎం స్థాయిని గౌరవించకుండా అడ్డగోలుగా మాట్లాడుతున్నారని, వీరి చిల్లర చేష్టలను ప్రజలు గమనిస్తున్నారని, కచ్చితంగా తమ ఓటుతో ఈ ముగ్గురికీ బుద్ధి చెబుతారని తెలిపారు. తాము ప్రతి గడపకు వెళ్లి సీఎం జగనన్న పాలనలో చేసిన మంచి గురించి వివరించి ఓట్లు అడుగుతున్నామని, ప్రతి గడపలోనూ తమకు విశేష ఆదరణ లభిస్తోందని తెలిపారు. తమ పార్టీ తప్పకుండా 175 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు. అదేవిధంగా 'విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి ఇప్పుడు పొలిటికల్ టూరిస్టులు వచ్చారు. వారు ఎన్నికల తర్వాత వెళ్లిపోతారు. నేను పక్కా లోకల్. జగనన్న అండ, ప్రజల ఆశీస్సులు, వైసీపీ కార్యకర్తలు, నాయకుల సహకారంతో భారీ మెజారిటీతో విజయం సాధిస్తా. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీటును జగనన్నకు గిఫ్టుగా ఇస్తా' అని ఆసిఫ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ ఇన్‌ఛార్జ్ బంక విజయమ్మ, కార్పొరేటర్లు యలకల చలపతిరావు, మహాదేవ్ అప్పాజీ, బాపతి కోటిరెడ్డి, నాయకులు నంబూరి ప్రదీప్, బంక చాముండేశ్వరి, దుర్గాశి కోటేశ్వరరావు, బీ.రాము, డీ.హిమబిందు, విజయ శంకర్, అంబానీ మౌనిక, దమయంతి, బాబు, పవన్‌రెడ్డి, రమేష్, సతీష్, అమీర్, సిహెచ్.ప్రసాద్, దేవి తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టిఎస్ఓ సెకండ్ లెవెల్లో శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఐ ఎన్ టి ఎస్ ఓ (ఇంటర్నేషనల్ టాలెంట్ సర్చ్ ఒలంపియాడ్) సెకండ్ లెవెల్ లో శ్రీ చైతన్య వన్ టౌన్ విద్యార్థులు విజయభేరి మోగించారు. ఐ ఎన్ టి ఎస్ ఓ సెకండ్ లెవెల్ లో మొత్తం 185 మంది విద్యార్థులు పాల్గొనగా వీరిలో ఒకరికి ట్యాబు, ముగ్గురికి స్మార్ట్ వాచ్ లు ,నలుగురికి స్పెషల్ ప్రైజ్ లు,14 మందికి గోల్డ్ మెడల్స్ లభించాయి. ఇంతటి ఘన విజయాన్ని చాటిన శ్రీ చైతన్య విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ కె. సునీత అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ ఇంతటి ఘన విజయానికి కారణం శ్రీ చైతన్య కరిక్యులం ,మేనేజ్మెంట్ ప్రణాళిక, ఉపాధ్యాయుల కేరింగ్ విద్యార్థు లను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా చేసిందని చెప్పారు. ఈ కార్య క్రమంలో ఈ జీఎం మురళీకృష్ణ, ఆర్ వి రాజేష్, కో ఆర్డినేటర్లు సురేష్ బాబు ,నరేష్ బాబు . ప్రిన్సిపాల్ కె. సునీత, డీన్ నరేష్, ఇచ్చార్చి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

ఏపీ ఐపీఈలో ఆన్‌అకాడమీ విద్యార్థి మధుసూధన్ రెడ్డికి 99.15 శాతం పర్సంటైల్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అన్‌అకాడమీ సెంటర్ విజయవాడలోచదువుకున్న మధుసూదన్ రెడ్డి, ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ఏపీ ఐపీఈ)లో 99.15 శాతం సాధించాడు. ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డు (ఏపీబీఐఈ) ప్రకటించిన మెరిట్ లిస్ట్‌లో ప్రస్తుతం నగరంలోని అన్‌అకాడమి సెంటర్‌లో చదువుతున్న మధుసూధన్ రెండోస్థానంలో నిలిచాడు. క్రమశిక్షణతో కూడిన ప్రిపరేషన్, కచ్చితమైన ప్రణాళిక, సమయపాలనతో కూడిన ప్రిపరేషన్ తో మధుసూధన్ ఈ ఘనత సాధించాడు. మునుపటి సంవత్సరం ప్రశ్నలను ప్రాక్టీస్ చేయడం, విశ్లేషించడం, తన బలహీనంగా ఉన్న టాపిక్స్ పై మరింత కృషి చేయడం టాప్ ర్యాంక్‌ను పొందడంలో కీలకమని అతడు అభిప్రాయపడ్డాడు.

కేబీఎన్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కేబీఎన్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులు అద్భుతాలు సృష్టిస్తున్నారని ఆ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అన్నారు. ఇటీవల ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల అభినందన కార్యక్రమాన్ని ఆ కళాశాల కమిటీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ సీఎస్‌ఈ గ్రూప్‌కు సంబంధించి మంగం హర్షిణి (988), దేవనబోయిన భూమిక (988) మార్కులు సాధించి రాష్ట్రంలోనే ముందు భాగాన ఉన్నారని పేర్కొన్నారు. అదేవిధంగా సీనియర్ ఇంటర్ ఏ అండ్ టీ గ్రూప్‌కు చెందిన పేపకాయల మేరీ (963), పీతా భానుప్రకాష్‌రెడ్డి (963) మార్కులు సాధించి రాష్ట్రంలో ముందు భాగాన ఉన్నారని చెప్పారు.జూనియర్ ఏ అండ్ టీ గ్రూప్‌కు సంబంధించి మోకా జాషువా (487), పూతి కుసుమకుమారి (487) మార్కులు సాధించారని రాష్ట్రంలోనే ముందు భాగంలో ఉన్నారని వివరించారు. జూనియర్ ఎంపీసీలో 470 మార్కులకుగాను ఎం శ్రీవైష్ణవి (465), సిహెచ్ తేజశ్వి (465), జూనియర్ బైపీసీలో 440 మార్కులకుగాను స్మితాషా (432), పీ లావణ్య (424)లు సాధించారని పేర్కొన్నారు. అదేవిధంగా సీనియర్ ఎంపీసీలో వెయ్యి మార్కులకు పీ మనోజ్‌కుమార్ (986), ఎన్ గగణశ్రీ (984), ఏ శ్రావ్యశ్రీ (982) సీనియర్ బైపీసీలో తన్మయిమధుశ్రీ (976), జీ నోబుల్‌గాడ్‌ఫ్రే (974) మార్కులు సాధించారని వివరించారు. వీరంతా కేవలం కొద్దిమంది విద్యార్థులు తాము సాధించిన విజయాలని పేర్కొన్నారు. విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధికి అన్ని విధాలుగా తమ కళాశాల పాటు పడుతుందన్నారు. తొలుత విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వీ నారాయణరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ భాగ్యకుమార్ ఫైన్ డైరెక్టర్ ఎన్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర టౌన్-మచిలీపట్నం : పేద విద్యార్థుల సేవే దైవ సేవగా భావించిన విశ్రాంత బాలభవన్ డైరెక్టర్ ఎంవిబిజి తిలక్ 40 వేల రూపాయలు విరాళం అందించి తన ధాతృత్వాన్ని ప్రకటించుకున్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థకు చేయూత అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తిలక్ మాట్లాడుతూ పేద విద్యార్థులను ఆదుకునేందుకు దాతలు ముందుకు వచ్చి వారికి సహాయ సహకారాలు అందించాలన్నారు. మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం బీటెక్ విద్యార్థి సమ్మెట వసంత్ కి 25 వేల రూపాయలు, అనీష్ వర్ధన్ కి పదివేల రూపాయలు, స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడే చలివేంద్ర నిర్వహణ నిమిత్తం ఐదు వేల రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు పి సాయి కృష్ణ ప్రసాద్ చైర్మన్ ఉల్లి రంగారావు జిల్లా కోఆర్డినేటర్ ముదిగొండ శాస్త్రి, కారుమూరి రాజేంద్రప్రసాద్, దేవాబత్తుల సీతారామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు తోడుగా మేమున్నాం

విశాలాంధ్ర-పెడన: పెడన పట్టణ మరియు పరిసర ప్రాంతాల్లో నిరుపేదలకు, వృద్ధులకు ఎల్లప్పుడు తోడుగా ఉంటామని మేమున్నాం సేవా సంస్థ సభ్యులు తెలిపారు. పట్టణంలోని రామలక్ష్మి వీవర్స్ కాలనీకి చెందిన చేనేత కార్మికుడు రెక్కాడితే గాని డొక్కాడని నేతన్న పిచ్చుక. రామకృష్ణ (50) సంవత్సరాలు ఇటీవల కాలంలో అనారోగ్య సమస్యతో శస్త్ర చికిత్స చేయించుకోవడం వల్ల కుటుంబం గడవడం చాలా కష్టంగా ఉందని సంస్థను ఆశ్రయించగా వారికి తక్షణ సహాయంగా మందుల కొరకు 2000/- నగదు మరియు మూడు నెలలకు సరిపడ (నిత్యవసర సరుకులు) మేమున్నాం సేవా కిట్టు ని వారి కుటుంబ సభ్యులకు మేమున్నాం సేవా సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ వీణం. శ్రీనివాస్ సారధ్యంలో అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల కాలం నుండి ఇటువంటి సేవలు నిర్విరామంగా కొనసాగించడం ఆనందంగా ఉందని, అన్నారు. ఈ కార్యక్రమం లో సంస్థ సభ్యులు పరసా జితేంద్ర నల్ల సాయిబాబు, మేడక. కిషోర్, పృథ్వి కోటయ్య, మోకా. పైడేశ్వరరావు,ఎస్ పి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు

బాల శివశంకర్ భగవాన్‌కు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : బాలశివశంకర్ భగవాన్‌కు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి స్వామి వారిని విశేషంగా అలంకరించారు. మండల పరిధిలోని దక్షిణచిరువోల్లంక మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారిపాలెం కృష్ణా నదీ నడుమ వెలసిన బాలశివశంకర భగవాన్‌కు క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయనం, వసంత ఋతువు, చైత్రమాసం, శుక్లపక్షం, సప్తమి తిధిని పురస్కరించుకుని సోమవారం ఆలయ నిర్వాహకురాలు గుడిసేవ విజయలక్ష్మీ స్వామి వారికి నవవిధ అభిషేకాలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. ముందుగా స్వామి వారిని కృష్ణానదీజలాలతో అభిషేకించారు. ఆలయ అర్చకులు కాశీభట్ల సుబ్బయ్య శాస్త్రి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు గోత్రనామాలతో పూజలు నిర్వహించి కర్పూర హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా దివిసీమ నుండే కాకుండా జిల్లా నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయ ఆవరణలో గల గణపతి కుమారస్వామి విగ్రహాలకు పూజలు నిర్వహించి నాగేంద్రస్వామి వారి పుట్టలో పాలు పోసి పూలు, పండ్లతో పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ నిర్వాహకురాలు గుడిసేవ విజయలక్ష్మీ స్వయంగా పర్యవేక్షించారు.

పెళ్ళి కుమార్తె, పెళ్ళి కుమారుడిగా సీతారాములు

విశాలాంధ్ర-అవనిగడ్డ : దశరథమహారాజు కుమారుడు శ్రీరామ చంద్రమూర్తిని, జనకమహారాజు కుమార్తె సీతాదేవిని పెళ్ళి, కుమారుడు, పెళ్ళి కుమార్తెగా ఆలయ అర్చకుల ఆద్వర్యంలో ముస్తాబు చేశారు. అవనిగడ్డ 3 వ వార్డులో వేంచ్చేసి ఉన్న శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమి మహోత్సవాల్లో భాగంగా 2వ రోజు అయిన సోమవారం సీతారాముల వారికి మంగళస్నానాలు చేయించి ఉదయం 9 గంటలకు ఆలయ ప్రధాన అర్చకులు క్రొవ్వి శ్రీరామమూర్తి వేదమంత్రోఛ్ఛారణల నడుమ అన్నపరెడ్డి శ్రీనివాసరావు దంపతులు అత్యంత వైభవంగా పెళ్ళి కుమార్తె , పెళ్ళి కుమారుడుగా ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో పెద్ద ఎత్తున ఉండరాళ్ళు వేడుకను మహిళా మూర్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

మేమంతా సిద్ధం సభకు తరలిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి గుడివాడలో నిర్వహిస్తున్న మేమంతా సిద్ధం సభకు నియోజకవర్గం నుండి వైసిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పార్టీ ఏర్పాటు చేసిన ఆర్.టి.సి బస్సులలో రలివెళ్ళారు. వైయస్‌ఆర్‌సిపి సోమవారం గుడివాడలో నిర్వహిస్తున్న మేమంతా సిద్ధం సభకు శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ఆద్వర్యంలో నియోజకవర్గంలోని 6 మండలాల నుండి తరలివెళ్ళారు.

అగ్ని మాపక వారోత్సవాలు

విశాలాంధ్ర-కంచికచర్ల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 20 వరుకు జరుగు అగ్నిమాపక వారోత్సవాల లో భాగంగా రెండవ రోజు సోమవారం నాడు ఫైర్ స్టేషన్ అధికారి పి.శ్రీనివాసరరావు, అధ్వర్యంలో కంచికచర్ల, జుజ్జూరు రోడ్డులో బస్ స్టాండ్ లో, ఆల్వా లో, అగ్ని మాపక గోడ పత్రిక,పాంప్లేటు పంచడమే కాకుండా ప్రజలకు అగ్ని ప్రమాదలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్ని మాపక అధికారి. పి.శ్రీనివిసరరావు, బి.శ్రీను, , ఎస్ కె తాజుద్దీన్, బి. సంజయ్ వర్మ, షేక్ సుభాని,శీలం శ్రీనివాస్, జి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను ఎన్నికల్లో ఓడించండి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఎస్సీ సంక్షేమ పథకాలు పునరుద్దరించబడాలంటే రానున్న ఎన్నికల్లో జగన్‌ను చిత్తుగా ఓడించాలి అని రాష్ట్ర మాదిగ సంఘాల జెఎసి రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ పిలుపునిచ్చారు.గాంధీనగర్‌లోని వారి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో మాదిగ కార్పొరేషన్‌కు ఒక్క రూపాయి కుడా ఇవ్వకుండా నిర్వీర్యం చేసిన ఘనత అయనే అన్నారు.రాష్ట్రంలో 29 ఎస్సీ రిజర్వు సీట్లలో మాదిగలకు కేవలం 10 సీట్లు మాత్రమే ఇచ్చి రాజకీయంగా అన్యాయం చేసి అవమానించారన్నారు.వర్గీకరణపై సుప్రీం కోర్టులో వాదనలు జరుగుతుంటే వైసిపి ప్రభుత్వం ఒక న్యాయవాదిని కుడా పెట్టకుండా అన్యాయం చేసి మాదిగల వ్యతిరేకిగా ముద్రవేసుకున్నారని అందుకోసమే జగన్ అంతమే మాదిగల పంతం కావాలని పిలుపునిచ్చారు.సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించి,ఎస్సీలకు చెందిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేయటం,దళితులపై దాడులు జరుగుతున్నా నోరు మెదపని ముఖ్యమంత్రి సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత లేదని విమర్శించారు.మాదిగలకు రాజకీయంగా 15 సీట్లు ఇచ్చి సామాజిక న్యాయం పాటించడమే కాకుండా, అధికారంలోకి వచ్చిన వెంటనే వర్గీకరణ చేసి,సామాజిక న్యాయం చేస్తానన్న చంద్రబాబుకే మాదిగల మద్దతు వుంటుందన్నారు. తెలుగుదేశం కూటమి గెలుపుకోసం 26 జిల్లాలలో ప్రచార యాత్ర ఈ నెల 18 నుంచి చేపడుతున్నామన్నారు.అనంతరం చంద్రబాబుకు మద్దతుగా కరపత్రాలు విడుదల చేశారు.ఈ సమావేశంలో ఆర్ జె ప్రకాష్, పొన్నెగంటి రమేష్, కొదమల బెంజిమెన్, వెజెండ్ల సుబ్బారావు,యర్రంశెట్టి ప్రసాద్ రెల్లి,కోటయ్య,మాదిగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.